


శనివారం । 11 । మే । 2024     పేజీలు: 10


## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న వార్డు కౌన్సిలర్ కోట మదు



కోదాడ టౌన్ మే 10 ( ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 22వ వార్డు కౌన్సిలర్ కోట మధు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ. నల్గొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీరారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసేలా ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలి అని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి హస్తం గుర్తుకు ఓటు వేసే విధంగా చొరవ చూపాలి అని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, టీపీసీసీ డెలిగేట్స్ లక్ష్మీనారాయణ రెడ్డి, ఎర్నేని వెంకటరత్నం బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, బ్రహ్మం, నిరంజన్, కమధను చంద్రశేఖర రావు, పార్టీలో చేరిన వారు రవి, ఆసిఫ్, విజయ్ ,కరుణాకర్ ,నవీన్, తరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### 13 న జరిగే పార్లమెంట్

# ఎన్నికలకు సర్వం సిద్ధం

జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంట్ ఎన్నికలు, పట్టభద్రుల ఎంఎల్సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన వెల్లడి




2

### పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ ముందు 48 గంటలు

# సైలెంట్ పిరియడ్

జిల్లా ఎస్పి చందనా దీప్తి



2

# ఎవరికి ఓటేద్దాం?

అభ్యర్థులపై ఓటర్లు ఆరా

నేతల గుణగణాలపై చర్చ

గ్రామాలు,పట్టణాల్లో ఇదే హాట్ టాపిక్

ఏ నలుగురు కలిసినా ఎన్నికలపైనే చర్చ

ఎవరైతే విజయం సాధిస్తారని ముచ్చట్లు

ప్రచారంలో కూలీలకు భలే డిమాండ్




హాలియా,ఏప్రిల్10(ప్రజా జ్యోతి) : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన నామినేషన్ల పర్వం ముగిసింది.ఉపసంహరణ తరువాత బరిలో 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.ఇది ఇలా ఉండగా ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో పట్టణాల్లో ఒకటే చర్చ నడుస్తున్నది.మే13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తారని జనం మాట్లాడుకుంటున్నారు.ఏ చౌరస్తాలో టీ పాయింట్ వద్ద, హొటళ్ల వద్ద ఏ నలుగురు కలిసిన ఇదే అంశంపై చర్చ సాగుతున్నది. ఎవరికి ఓటు వేద్దాం అని చర్చించుకుంటున్నారు.అదేవిధంగా ఆయా పార్టీల అభ్యర్థుల గుణగణాలు,ఇప్పటివరకు వారు చేసిన సేవా కార్యక్రమాల పైన కూడ ఆరా తీస్తున్నారు.ఎవరికి ఓటు వేస్తే బాగుంటుందని ఓటర్లు మాట్లాడుకుంటూ కనిపిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ దగ్గర పడుతున్న కొద్ది ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రచారంలో భాగంగా జనం బారీగా కనిపించేందుకు ప్రధాన ప్రతిపక్ష పార్టీల నేతలు నానా తంటాలు పడుతున్నారు.ఈ నేపథ్యంలో

..మిగతా 2లో


# కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన




**కాంగ్రెస్నుగెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి**

**ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి**

కోదాడ టౌన్ మే 10 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా ,మే 10: కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి ఆఫీసులో, ఎమ్మెల్యే సమక్షంలో ఉదయం టిఆర్ఎస్ పార్టీ నుండి డాక్టర్ బ్రహ్మంలను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.కూటమి బలపరిచిన నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని ఆదరించి అఖండ మెజారిటీ అందించాలని కోదాడ నియోజకవర్గం శాసన సభ్యురాలు నలమాల ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. 17వ వార్డు కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు ఆధ్వర్యంలో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు



.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలో ప్రజా పాలన రావాలంటే ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కోదాడ నియోజకవర్గంలో అధిక మెజార్టీ తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహబూబ్ జానీ, పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు ,మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రామినేని శ్రీనివాసరావు ,దాదావలి, కాసిం సత్యనారాయణ, మల్లారెడ్డి, అఖిల్ రెడ్డి, ప్రసాద్,భూపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎవరికి ఓటేద్దాం?

**మొదటి పేజీ తరువాయి...**

అడ్డా కూలీలు,రోజువారి పనికి వెళ్లే కూలీలకు బాగా డిమాండ్ ఏర్పడిందని చెప్పవచ్చు.ప్రచారంలో జనం తగ్గకుండా ఉండేందుకు నేతలు ఎంత పెట్టేందుకైనా వెనకాడడం లేదని తెలుస్తుంది.ప్రచారానికి వచ్చే మహిళలకు ప్రాంతాలు డిమాండ్ ను బట్టి 250 నుండి 300 వరకు పురుషులకైతే 300 నుంచి 500 రూపాయలు బిర్యానీ ప్యాకెట్ ఇస్తున్నట్లు తెలుస్తోంది.ప్రచారంలో సుమారు రెండు మూడు వందల మంది కంటే తక్కువ లేకుండా ప్రధాన పార్టీల అభ్యర్థులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రచారానికి వచ్చే కూలీలకు రాను పోను రవాణా ఖర్చులు కూడా ఇవ్వడం గమనార్హం.

**చోటా మోటా లీడర్లకు గాలం**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో పట్టణాల్లో ద్వితీయ శ్రేణి నాయకులకు బాగా డిమాండ్ ఏర్పడిందని చెప్పవచ్చు. అభ్యర్థులకు సంబంధించిన ముఖ్య నేతలు వారిని మచ్చిక చేసుకుంటున్నారు.వారికి గాలం వేస్తే గంప గుట్టుగా ఓట్లు రాలుతాయని నేతలు భావిస్తున్నారు. ఏదేమైనా తమకు ఓట్లు భారీగా రావాలని నేతలు వారికి సూచిస్తున్నారు. వారి డిమాండ్లకు సైతం సానుకూలంగా స్పందిస్తున్నారు.నేతలు కుల సంఘాలకు సైతం భారీగా హామీలు ఇస్తున్నారు.ఓటు మాత్రం తమకే వేయాలని వారితో ఓట్లు కూడా వేయించుకుంటున్నారు.మొత్తం మీద పార్లమెంట్ ఎన్నికల ప్రచారం రసవత్తరంగా సాగుతున్నాయి.ఈ హామీలు ఎంతవరకు పని చేశాయో తెలుసుకోవాలంటే జూన్ 4 వరకు వేచి చూడాల్సిందే.

# బిసి నేత ఆర్.కృష్ణయ్యపై రాయి దాడిని ఖండిస్తున్నాం

**తిరుమలగిరి అశోక్**




మిర్యాలగూడ, మే 10, ( ప్రజా జ్యోతి ): ఆంధ్ర ప్రదేశ్ లోని శ్రీకాళహస్తి లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పై కొంతమంది టిడిపి నాయకులు రాయితో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం గత 50 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు ఆర్.కృష్ణయ్య అని అన్నారు.ఆయన పోరాట పటిమను చూసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆర్.కృష్ణయ్య ను రాజ్యసభ సభ్యుడి గా నియమించడం జరిగిందన్నారు. ఇది ఓర్చుకోలేని టిడిపి నాయకులు నిన్న ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆర్ కృష్ణయ్య పై కొంతమంది టిడిపి నాయకులు రాయి తో దాడి చేయడం అన్యాయమన్నారు. చంద్రబాబు నాయుడు బీసీ వ్యతిరేకి కాబట్టే గతంలో ఆర్ కృష్ణయ్య రాజ్యసభ కు వెళ్లడాన్ని వ్యతిరేకించడం జరిగిందన్నారు.ఎవరైతే దాడి చేశారో వారిని తక్షణమే గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి రాళ్ళ దాడులను తక్షణమే ఆపకపోతే బీసీ లందరూ తిరగబడి చంద్రబాబు నాయుడు పై చెప్పులు దాడులు కూడా చేయడానికి వెనకకు పోమని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్లపూడి శ్రీను, రాయించు నరసింహ, చిలకల మురళి యాదవ్, నరేష్, గంగాధర్, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానికి సాయం

భూదాన్ పోచంపల్లి, మే 10 (ప్రజాజ్యోతి): మండలంలోని ధర్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన రాజన్న మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని మాజీ సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి సందర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం బాధిత కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆ కుటుంబానికి తన భరోసా ఎల్లప్పుడూ అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కాటమరాజు శివ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసుల చిన్న సత్తయ్య సుర్వి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# 11 సాయంత్రం నుండి ప్రచారం పరిసమాప్తి

**పట్టభద్రుల ఎం ఎల్ సి ఎన్నికల్లో 63 నామినేషన్లు చెల్లుబాటు,6 నామినేషన్లు తిరస్కరణ**

**జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి,నల్గొండ పార్లమెంట్ ఎన్నికలు,పట్టభద్రుల ఎం ఎల్ సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన వెల్లడి**

**పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు, పట్టభద్రుల శాసనమండలి ఉపఎన్నిక నిర్వహణపై రిటర్నింగ్ అధికారి నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన ప్రెస్ మీట్**




నల్లగొండ మే 10(ప్రజాజ్యోతి): నల్లగొండ పార్లమెంటు స్థానానికి మే 13 న పోలింగ్ నిర్వహించడానికి అన్ని రకాల ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరి చందన తెలిపారు. శుక్రవారం అమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పార్లమెంటు ఎన్నికలు, శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికపై మీడియో సమావేశం నిర్వహించారు. ఈనెల 13న ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు పార్లమెంట్ పోలింగ్ జరుగుతుందని, సాయంత్రం 6 గంటల లోపు పోలింగ్ కేంద్రం పరిధి లోని 100 మీటర్ల లోనికి వచ్చిన వాళ్లకి టోకెన్లు ఇచ్చి ఓటు వేయడానికి అవకాశం ఇస్తామని తెలిపారు. ఇప్పటికే జిల్లా కేంద్రం నుండి అన్ని అసెంబ్లీ నియోజకవర్గలకు ఈవీఎం లను పంపించామని, ఈనెల 12న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ల నుండి ఆయా పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సిబ్బందితోపాటు ఈవీఎంలు చేరుకుంటాయని తెలిపారు. అభ్యర్థులు ఈనెల 11న సాయంత్రం తమ ప్రచారాలను నిలిపివేయాలని ప్రచారాలు నిలిపివేసిన సమయం నుండి పోలింగ్ పూర్తయ్యేంతవరకు మద్యం పై నియంత్రణ ఉంటుందన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి అన్ని రకాలుగా అవగాహన కార్యక్రమాలు చేపట్టామని, యువ ఓటర్లు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎండలను దృష్టిలో పెట్టుకొని అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద నీడ, తాగునీటి సదుపాయాలు కల్పించామన్నారు. దివ్యాంగ ఓటర్లకు ప్రత్యేకమైన సదుపాయాలు కల్పించామని, వారిని తీసుకురావడానికి తీసుకు వెళ్ళడానికి సహాయకులను ఏర్పాటు చేశామన్నారు. ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా అంబులెన్స్ సైతం అందుబాటులో ఉంచామని, ఎన్నికలు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉందన్నారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికకు ఈనెల 2న నుండి 9 వరకు నామినేషన్ల స్వీకరణ జరిగిందని. మొత్తం 69 మంది అభ్యర్థులు 117 సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించగా, శుక్రవారం నామినేషన్ల పరిశీలనలో ఆరుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించామ న్నారు. ఈ నెల 13 న 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, శని, ఆదివారాలు సెలవు దినాలైనందున నామినేషన్ల ఉపసంహరణ దరఖాస్తులు స్వీకరించడం జరగదని స్పష్టం చేశారు. ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంటుందని తెలిపారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం 12 జిల్లాలలో విస్తరించి ఉందని తెలిపారు. బ్యాలెట్ పేపర్ ద్వారా ఈ ఎన్నిక జరుగుతుందని, మొత్తం 4.63 లక్షల ఓటర్లు 605 పోలింగ్ స్టేషన్లలో తమ ఓటు హక్కు వినియోగించుకుంటారని తెలిపారు. నల్గొండ శివారులోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న రాష్ట్ర గిడ్డంగుల శాఖ గోదాములో జూన్ 5న కౌంటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ములుగు రెవెన్యూ ఆదనపు కలెక్టర్, శాసన మండలి పట్టబద్రుల సహాయ రిటర్నింగ్ అధికారి సిహెచ్ మహేందర్ జి, ఏ ఆర్ ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, పార్లమెంట్ ఎన్నికల డిప్యూటీ రిటర్నింగ్ ఆఫీసర్ స్పెషల్ కలెక్టర్ నటరాజ్, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యు. వెంకటేశ్వర్లు, మీడియా నోడల్ అధికారి ఇండస్ట్రీస్ జి ఎం కోటేశ్వర రావు హాజరయ్యారు.

# పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ ముందు 48 గంటలు సైలెంట్ పిరియడ్

**ఎన్నికల దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలి........**

**జిల్లా ఎస్పి చందనా దీప్తి**



నల్లగొండ మే 10(ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకొనుటకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని, పోలింగ్ ముందు 48 గంటలు తేది 11-05-2024 సాయంత్రం 5 గంటల నుండి తేది 13-05-2024 పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరియడ్ ఉంటుందని జిల్లా ఎస్పీ చందన దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో రాజకీయ పార్టీలు సమావేశాలు నిర్వహించరాదని అన్నారు.జిల్లాలో 144 సెక్షన్ అమలు లో ఉంటుందని, ఎవ్వరూ 5 గురి కంటే ఎక్కువ గుంపులుగా ఉండ కూడదని అన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే నగదు, మద్యం,ఇతర వస్తువుల రవాణా పై మరింత పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎవరైన ఓటర్లను ఆకర్షించేందుకు ఉచిత పంపిణీలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన పిర్యాదులు సి.విజిల్ ఆప్ ద్వారా పిర్యాదు చేయగలరని అన్నారు. ఈ ఎన్నికల భద్రతా దృష్ట్యా ఎన్నికలు సజావుగా సాగటానికి ఈ దిగువ తెలిపిన నిబంధనలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేయనైనది. శనివారం సాయంత్రం 5 గంటల నుండి సోమవారం ఎన్నికలు ముగిసే వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఈ సమయంలో 5 మంది కంటే ఎక్కువ వ్యక్తులతో ఉండడం నిషేదం పోలింగ్ కు 48 గంటల ముందు నుండే ప్రతీ ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమావేశాలు, ఇంటింటా ప్రచారం లాంటివి చేయవద్దు....వేరే నియోజక వర్గం నుండి ప్రచారానికి వచ్చిన వాళ్లు స్థానికంగా ఏవ్వరూ ఉండకూడదు......లాడ్జ్ లు, గెస్ట్ హౌస్ లు, హెూటళ్లలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు మరియు రాజకీయ పార్టీ ల వారు 11 నా సాయంత్రం 5 గంటల లోపు ఖాళీ చేసి వెళ్లిపోవాలని, లాడ్జీలలో, హెూటళ్లలో బస చేయడానికి ఎవ్వరయిన హస్పటల్ గురించి మరి ఏ ఇతర వ్యక్తిగత కారణాలతో వచ్చినట్లయితే వారు పూర్తి వివరాలు, గుర్తింపు కార్డులు పరిశీలించిన తర్వాత అనుమతించాలి. వారు వచ్చిన సమయం, వెళ్లిన సమయం పూర్తి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలి, లాడ్జీకి,హెూటల్ కి రాజకీయ పార్టీల వ్యక్తులు, అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటు హక్కు లేని వ్యక్తులు బస చేయడానికి వస్తే వారిని అనుమతించవద్దు, వారి గురించి సంబంధిత పోలీసులకు తెలియజేయాలి......మద్యం దుకాణం యాజమానులు టోకెన్ విధానంలో పెద్ద ఎత్తున రాజకీయ పార్టీలకు / వ్యక్తు లకు మద్యం అమ్మితే వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రజల యొక్క ఓట్లు పొందడానికై ఎవరైనా లేదా ఏ రాజకీయ పార్టీలు అయినా ఎలాంటి మైక్ లు / పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ను ఉపయోగించి ప్రచారం చేయడం మరియు సమూహాముగా ఉన్నట్లయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగును. తేది: 13-05-2024 నాడు ఓట్లు వేసే రోజు ఓటర్లను ప్రభావితం చేయడానికి రాజకీయ పార్టీ బ్యానర్లు లేదా లోగోలతో షామియానా, మొదలైన నిర్మాణాలను ఏర్పాటు చేయకూడదు.....పోలింగ్ జరిగే రోజు పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఎన్నికల నిర్వహణకు అంతరాయం కలిగించే విధంగా ఉండరాదు. పోలింగ్ కేంద్రాల్లో కి సెల్ ఫోన్లు,ఎలాక్రానిక్ వస్తువులు, మండే పదార్థాం లేదా ఇతర పదార్థాలను తీసుకెళ్లరాదు........పోలింగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న ఇండ్ల యాజమానులు బయటి వ్యక్తులను ఎవ్వరిని అనుమతించకూడదు. అలాగే పోలింగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన వారి ఇండ్ల యాజమానులకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఓటర్లను ఎవ్వరు కూడా ప్రలోభపెట్టకూడదు, బయభ్రాంతులకు గురిచేయవద్దు. ప్రామిస్ ( ఒట్టు ) చేయించరాదు. ఎవ్వరయిన పై విధంగా చేసినట్లయితే వారిపై చర్యలు తీసుకోబడును.... ఏ రాజకీయ పార్టీ వారు / ఏ వ్యక్తులు కూడా ఓటర్లను ఓటింగ్ కేంద్రాలకు వాహనాలలో తరలించరాదు, ట్రాన్స్ పోర్ట్ చేయరాదు. కావున ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున, పై నిబంధనలను ఏ పార్టీవారయిన, ఏ వ్యక్తులయిన ఎవ్వరయిన ఉల్లంఘించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు జిల్లా ఎన్నికల అధికారులు సిద్ధంగా ఉండాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**పార్లమెంట్ ఎన్నికలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**

**పోలింగ్ కు 78 గంటల ముందు, 48 గంటల ముందు చేయవలసిన అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాల పై దృష్టి సారించాలి**

**1950 టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చే ఫిర్యాదులపై సైతం వెంటనే చర్యలు తీసుకోవాలి**



నల్లగొండ మే 10 (ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతున్నందున జిల్లా ఎన్నికల అధికారులు పోలింగ్ కు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం అయన హైదరాబాద్ నుండి పార్లమెంట్ ఎన్నికలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ కు 78 గంటల ముందు, 48 గంటల ముందు చేయవలసిన అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాల పై దృష్టి సారించాలని, అదేవిధంగా కోరారు. పార్లమెంటు ఎన్నికలలో స్ట్రాంగ్ రూమ్ ల సీలింగ్, రిపోర్టులను సకాలంలో పంపించడం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. చివరి నిమిషంలో వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, ఎప్పటికప్పుడే వాటికి తీసుకున్న చర్యలపై సమాధానాలు పంపించాలని, అలాగే 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చే ఫిర్యాదులపై సైతం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, టాయిలెట్లు, సిబ్బందికి భోజనం సైతం ఏర్పాటు చేయాలన్నారు. చివరి సమయంలో పార్టీలు, అభ్యర్థులు మద్యం డబ్బు వంటివి పంపిణీ చేయకుండా వాటిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు, పోలింగ్ రోజు



కేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ విధింపు , 48 గంటల ముందునుండి ఎలాంటి లౌడ్ స్పీకర్లకు అనుమతించవద్దని, ఎం సి ఎం సి ద్వారా మంజూరు. చేసే రాజకీయ ప్రకటనల అనుమతులు తక్షణం జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, మోడల్ పోలింగ్ కేంద్రాలు, వుమెన్ పోలింగ్ కేంద్రాలు తదితర అంశాలకు సంబంధించిన ఫోటోలను శనివారం నాటికి పంపించాలని ఆదేశించారు. అడిషనల్ సీఈవోలు సర్ఫరాజ్ అహ్మద్, లోకేష్ కుమార్ లు పలు అంశాలపై సూచనలు ఇవ్వగా, జిల్లా నుండి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్, పార్లమెంట్ ఎన్నికల డిప్యూటీఆర్ఓ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, ఆర్డీవో రవికుమార్, జిల్లా పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి శ్రీదేవి, మాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి డి, ఆర్ డి ఓ నాగిరెడ్డి, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతిరావు తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డినీ గెలిపించండి

**ఉపాధి కూలీలతో కలిసి పనిచేసిన ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం, మే 10, (ప్రజాజ్యోతి) : భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చావల కిరణ్ కుమార్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి ఉపాధి కూలీలను కోరారు. శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఉపాధి కూలీల వద్దకు కాంగ్రెస్ సిపిఐ నాయకులు వెళ్లారు. వారితో కలిసి మట్టి పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఉత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి తో పాటు సిపిఐ ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య పలువురు కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని వివరించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతోపాటు పలు





పథకాలను అమలు చేస్తుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. బిజెపి ప్రభుత్వం పేదలకు అందుతున్న పథకాలన్నింటిని రద్దు చేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లను ఎత్తివేయాలని బిజెపి ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిలబెట్టిన ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మందుల బాలకృష్ణ, నాయకులు ఎండి అక్బర్ అలీ, ఉప్పల లింగస్వామి, మాజీ సర్పంచ్ కొండేటి నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి, నాయకులు ఎండి రహీం షరీఫ్, అబ్బగోనీ వంశీ, బద్దుల యాదగిరి, దూసరి వెంకటేష్, ఉప్పల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లోకి తెరిచిన గేట్లు.... భారీగా చేరికలు

**కోలాహలంగా కాంగ్రెస్ కార్యాలయం**

మిర్యాలగూడ, మే 10, ( ప్రజా జ్యోతి ): కాంగ్రెస్ పార్టీ ఘర్ వాపసి అంటూ ఆపరేషన్ ఆకర్ష మొదలుపెట్టి గేట్లు తెరవడంతో ఇతర పార్టీల నుండి నిత్యం వందలాది మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ కు రాజీనామాలు సమర్పించి హస్తం గూటికి చేరుకొని మూడు రంగుల కండవాలు కప్పుకుంటున్నారు. నియోజకవర్గంలో ఇన్నాళ్లు బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భాస్కరరావుకు కుడి ఎడమలు గా ఉన్న నాయకులంతా తమ అనుచర వర్గంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడంతో నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ దాదాపుగా కనుమరుగయ్యే పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్కు వ్యతిరేకంగా పనిచేసిన వారంతా ఇప్పుడు ప్లేట్ ఫిరాయించి, కాంగ్రెస్



కండువాళ్ళు కప్పుకొని జై కొట్టుతుండటంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. కానీ ఇది అధిష్టాన నిర్ణయం అంటూ అగ్రనాయకత్వం పేర్కొనడం తో చేసేదేమీ లేక చూస్తుండాల్సిన పరిస్థితి నెలకొందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం కాల్వపల్లి, కాల్వపల్లి తండా లకు చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు మేడబోయిన సైదులు, వాంకుడోత్ దులియా, రవి, రమేష్, వెంకన్నల ఆధ్వర్యంలో సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ) వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీలు, పరిపాలన తీరు చూసి ఆకర్షితులై తాము పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కుందూరు రఘువీర్ రెడ్డి ని ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధీరవత్ స్కైలాబ్ నాయక్, మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య, బాదావత్ ప్రతాప్ సింగ్, ఉగిడి అంజయ్య, జెట్టి వెంకటేశ్వర్లు, వీరేపల్లి రామకృష్ణ తదితరులు ఉన్నారు.



# ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం

**చిలుకూరు మండలం పోలేని గూడెంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ, జెడ్పిటిసి, కాంగ్రెస్ నాయకులు**

చిలుకూరు మే 10 (ప్రజా జ్యోతి ): మండలంలోని చెన్నారి గూడెం, ఆచార్యుల గూడెం, పోలేని గూడెం తదితర గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీతా వెంకటేశ్వర్లు, పిండ్రాతి హనుమంతరావు, ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పి వి రావు 75వ జయంతి వేడుకలు



మిర్యాలగూడ, మే 10, ( ప్రజా జ్యోతి ): మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పివి రావు 75వ జయంతి వేడుకలను శు క్రవారం మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పని నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో పివి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల జాతి కోసం పివి రావు తన ప్రాణాలనే కోల్పోయి హక్కులు సాధించి పెట్టిన మహనీయుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు మాదుగుల శ్రీనివాస్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బైరం నరసయ్య, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ నాగటి జోసెఫ్, మాల మానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి విజయ్, సామా నగేష్ ,బొప్పని రవి, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర పాలన ఉన్న సత్తా కాంగ్రెస్ దే



కోదాడ టౌన్ మే 10 ( ప్రజా జ్యోతి): దేశంలో సుస్థిర పాలన ఉన్న సత్తా కాంగ్రెస్ పార్టీ దే అని కాంగ్రెస్ పార్టీ కోదాడ పట్టణ ప్రధానకార్యదర్శి పాలురి సత్యనారాయణ స్థానిక కౌన్సిలర్ తిపిరి శెట్టి సుశీల రాజు అన్నారు. శుక్రవారం 31 వ వార్డులో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాహుల్ గాంధీ మేనిఫెస్టోను వివరించారు. సంక్షేమ పథకాలు అన్ని ప్రజలకు అందిస్తామన్నారు. నల్లగొండ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి నీ ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయపూడి వెంకటనారాయణ, సైదా నాయక్, యాకోబు, పాపారావు, జి ఎస్ ఆర్ చౌదరి , ఆళ్ల భాగ్యరాజు, దాములూరు సత్యనారాయణ, సింగ్ రంగయ్య, ఎస్.కె ఖాసిం, శేఖర్ రెడ్డి



## బూర నర్సయ్య గెలుపు కాంక్షిస్తూ బీజేపి విస్తృత ప్రచారం

నాంపల్లి, మే,10 (ప్రజాజ్యోతి):మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో ఉపాధి హామీ పని వద్ద భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య కి ఓటు వేసి గెలిపించాలని బీజేపి నాయకులు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏరెడ్ల శ్రీనివాస రెడ్డి ఉపాధి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ హాయంలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మునుగోడు ప్రభారీ మదన్ మోహన్, మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా, చిరుమామిళ్ల గిరిబాబు,కాంత రెడ్డి, శ్రీశైలం, భాస్కర్, బీజేవైఎం అధ్యక్షులు నాంపల్లి సతీష్, శ్రీనివాస్, శివ గౌడ్,గౌరు వెంకటయ్య, బూత్ అధ్యక్షులు సాలయ్య, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిలుకూరు మే 10 (ప్రజా జ్యోతి ):మండలంలోని బేతవోలు ఫీడర్ పరిధిలో శనివారం విద్యుత్ అంతరాయం ఉనట్లుగా విద్యుత్ శాఖ ఏఈ కె. సైదయ శుక్రవారం విలేకరులకు తెలిపారు. బేతవోలు ఫీడర్ పరిధిలోని బేతవోలు, పోలేనిగూడెం గ్రామాల్లో 11 కెవి విద్యుత్ తీగెలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించనునట్లుగా తెలిపారు. ఆయా గ్రామాల్లో ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లుగా తెలిపారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

హుజూర్ నగర్, మే 10 (ప్రజా జ్యోతి): బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలో బీఆర్ఎస్ ప్రచారంలో భాగంగా 23వ, 6వ వార్డ్ నందు నల్లగొండ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును కోరుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో అధికారంలోకి రావడం జరిగిందని 100 రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని అమలు చేయడం చేతకాక చతికిల పడిపోయిందని, ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. మతోన్మాదాన్ని ప్రోత్సహించే ఈ బీజేపీ పార్టీని ఈ దేశం నుండి పారద్రోలాలన్నారు. తెలంగాణలో సభండ వర్గాలు సంక్షేమ దిశగా పయనించాలంటే అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ అమర్ గౌడ్, జక్కుల నాగేశ్వరావు, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, అడ్వకేట్ నగేష్ రాథోడ్, కోల శ్రీనివాస్ గౌడ్, ములకపల్లి రాంబాబు, నయీమ్, రాము, నాగరాజు, అంజి, రవీందర్, సాయి, నాగమణి, అధిక సంఖ్య లో వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌తోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం

### మాజీ ఎమ్మెల్సీలు బి.మోహన్ రెడ్డి, పూల రవీందర్

మిర్యాలగూడ, మే 10, ( ప్రజా జ్యోతి ): కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని మాజీ ఎమ్మెల్సీలు బి మోహన్ రెడ్డి, పూల రవీందర్ లు అన్నారు. శుక్రవారం స్థానిక కుందూరు రఘువీర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, భువనగిరి పార్లమెంటు నియోజవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డిలకు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయుల సర్వీసులు ఏర్పాటు చేసి ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని, విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా



స్పందించిందని చెప్పారు. పెండింగ్లో ఉన్న 4 డి ఏ లలో రెండు డిఏలు చెల్లించేందుకు ప్రభుత్వ అంగీకరించిందని తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఒకటో తేదీన జీతాలు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. భాషా పండితులు పీఈటీల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. పి ఆర్ సి లో 50 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని కోరారు ఉద్యోగ, ఉపాధ్యాయు, పెన్షనర్ల హెల్త్ కార్డులు పనిచేయడం లేదని కేవలం రెండు లక్షల రూపాయల వరకే పరిమితం చేశారని అది కూడా అమలు కావడం లేదని అన్నారు.హెల్త్ కార్డులు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. టెట్ తో సంబంధం లేకుండా ఏ దో న్న త ం ల ం కల్పించాలన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ సహకారంతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. 13వ తారీకు జరిగే పోలింగ్లో హస్త%శీ% గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పిఆర్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు పి. వెంకట్ రెడ్డి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## సమాచార హక్కు చట్టం వజ్రాయుధం

### తెలుగు ఉభయ రాష్ట్రాల మాజీ ప్రధాన సమాచార కమిషనర్ వర్రే వెంకటేశ్వర్లు

నాగారం మే 10 ప్రజా జ్యోతి: సమాచార హక్కు చట్టం సామాన్యుల చేతిలో వజ్రాయుధం లాంటిదనితెలుగు ఉభయ రాష్ట్రాల మాజీ ప్రధాన సమాచార కమిషనర్ వర్రే వెంకటేశ్వర్లు అని అన్నారు.నాగారం మండల కేంద్రంలో సమాచార హక్కు వికాస సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుంట కండ్ల ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని అక్టోబర్ 12-2005 న కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలుచేశారు.దేశం భాగస్వామ్యంలో అధికార దుర్వినియోగం కాకుండా కాపాడడమే లక్ష్యం. అవినీతిని పారదొలాలని ప్రజలే ప్రశ్నించాలని అన్నారు. ఈ చట్టాన్ని పాట్యాంశంలో చేర్చితే ప్రజల్లోకి వెళ్తుందన్నారు.బాధ్యతలు విలువలు సమాజంలో చట్టం యొక్క విలువలను తెలుసు కోవాలని అన్నారు.సమాచార హక్కు చట్టాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం పారదర్శకంగా పనిచేయాలని జవాబు దారి తనంగా పనిచేయాలని, అవినీతి నిర్మూలించడం




కోసం ఈ చట్టం ప్రధాన ఉద్దేశం అన్నారు.అనంతరం వెంకటేశ్వర్లు ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్ర మంలో యర్రమాద కృష్ణారెడ్డి, నారా యణ, జోసెఫ్, హేమలత,కాచంత్యనా రాయణ, కాసర్ల సురేందర్ రెడ్డి,పాశం యాదవ రెడ్డి, పేరాల పులమ్మ, సుజాత , శ్రీధర్,లింగమల్లు,వంశి, తదితరుల పాల్గొన్నారు.

## దేశానికి దిక్సూచి ఎర్రజెండా

### మంచాల మధు

భూదాన్ పోచంపల్లి, మే 10 (ప్రజాజ్యోతి): దేశ సంపదను సృష్టిస్తున్న కార్మిక కర్షకుల బ్రతుకులకు అండగా ఎర్రజెండా అని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు అన్నారు. శుక్రవారం రోజున భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎండి జాంగిర్ గెలుపు కాంక్షిస్తూ మండలంలోని భీమన పల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి దేశ అభివృద్ధికి ఎర్రజెండా దిక్సూచని ప్రశ్నించే గొంతుక ఎర్రజెండా ఉండాలని అన్నారు. అందుకే మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జాంగి ర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి పార్లమెంటుకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు మండల కమిటీ సభ్యులు కలుకూరి బిక్షపతి నాయకులు మాజీ ఎంపీటీసీ బూరుగు బిక్షపతి, గుణి మల్లేశా, బూరుగు నరసింహ చెరుకు చంద్రయ్య, గూని వంశీ పాల్గొన్నారు.



# ఎంపీ అభ్యర్థిగా క్యామ మల్లేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి

### రాష్ట్ర నాయకులు చింతల వెంకటేష్వర్ రెడ్డి

భువనగిరి,మే 10 (ప్రజాజ్యోతి):కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి ఆరు నెలలు గడవక ముందే ప్రజల విశ్వసనీయత కోల్పోయిందని అతి తక్కువ సమయంలో ప్రజా విశ్వాసం కోల్పోయిన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రికార్డు సృష్టించారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లోకి వస్తే ఏదో జరుగుతుందని ప్రజలు ఆశపడ్డారని, హస్తం పార్టీ అసలు నిజస్వరూపం తెలుసుకుని జనం ఆవేదన చెందుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి మాటలు, ఆయన చేసే చేతలకు అసలు పొంతన ఉండదన్నారు.పంట పెట్టుబడిగా ఐదు నెలల క్రితం అందాల్సిన రైతుబంధు ధాన్యం అమ్ముకునే సమయంలో డబ్బులు జమ చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల నేపథ్యంలో కేవలం ఓట్ల కోసమే రైతుబంధు డబ్బులు ఖాతాల్లో జమ చేశారని ఆరోపించారు. అందరికీ ఇదే ఆఖరి రైతు బంధు అని,సీలింగ్ పెట్టి రైతుల నోట్లో మట్టి కొట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ బస్సు యాత్ర తర్వాత ప్రజల్లో విశ్వాసం కోల్పోయా మని భావించాకే..రైతులకు రైతుబంధు,డబ్బులుజమ చేశారని చెప్పారు.ఈ విషయాలన్నీ బీఆర్ఎస్ కేడర్ ప్రజలకు వివరించాలని పిలుపు నిచ్చారు.రాష్ట్రంలో కర్షకులు



పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు క్వింటాల్కు రూ.500 బోనస్ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొంటలేదని, కొన్న ధాన్యం కూడా సకాలంలో రవాణా చేయడంలేదని మండిపడ్డారు.విద్యుత్ కొరతతో ఇన్వెర్టర్లు, జనరేటర్ల స్థానం వచ్చే పరిస్థితి ఉందన్నారు.బస్సుల సంఖ్య తగ్గించి,ప్రయాణికులు కొట్టుకుచచ్చే పరిస్థితి వచ్చింద న్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేండ్లు పాటు కొనసాగుతుందనే గ్యారెంటీ లేదని విమర్శించారు. ఆ పార్టీలోని నేతలే కొట్లాడుకొనే చీల్చి పరిస్థితి వస్తుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు అమలు కావాలంటే బీఆర్ఎస్ గెలిపించాలన్నారు. దేశంలో అభివృద్ధి, సంక్షేమ రెండు కండ్లలా పరిపాలన చేసిన ఘనత కేసీఆర్కి దక్కుతుం దన్నారు.మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి జిల్లాలో రెండు ఎంపీస్థానాలను బీఆర్ఎస్ గెలుచుకుం టుందన్నారు.బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి క్యామ మల్లేశ్ బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి అని, రాజకీయాల్లో అపారఅనుభవం ఉందని,గెలిపిస్తే ప్రాంత అభివృద్ధి కోసం క్రుషి చేస్తారని, కారుగుర్తుకు ఓటేసి గెలిపిం చాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో భువనగిరి పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి,కుతాడిసురేష్ వళ్లపు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన.. కాంగ్రెస్ తోనే సాధ్యం**

**కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుని కాంక్షిస్తూ దేవలమ్మ నాగారం లో కాంగ్రెస్ కార్యకర్తల భారీ ర్యాలీ**

**వరకాంతం జంగారెడ్డి, జక్క సుధాకర్ రెడ్డి, సురుగు శ్రీనివాస్ గౌడ్**





చౌటుప్పల్ మే 10 ( ప్రజా జ్యోతి ) ప్రజలందరూ చామల కిరణ్ కుమార్ రెడ్డి ని నిండు మనస్సుతో ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని శ్రీ ఆదిమావిష్ణు దేవాలయం చైర్మన్ వరకాంతం జంగారెడ్డి,జక్క సుధాకర్ రెడ్డి, సురుగు శ్రీనివాస్ గౌడ్ లు పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం దేవలమ్మ నాగారంలో రామాలయం నుంచి మార్కండేయ కాలనీ వరకు గ్రామ శాఖ అధ్యక్షుడు జక్క సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్ర సేన రెడ్డి, దేవలమ్మ నాగారం ఎంపీటీసీ సురుగు రాజమ్మ, ఎన్నికల ఇంచార్జ్ సిద్దిపేట శేఖర్ రెడ్డి, పాశం సంజయ్ బాబు ముఖ్య అతిథిగా హాజరైనారు. అనంతరం కార్నర్ మీటింగ్లో వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ స్థాయిలో చామల కిరణ్ కుమార్ రెడ్డి ని లక్ష మెజార్టీతో గెలిపించడానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు .భువనగిరి అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే నాయకుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.చామల కిరణ్ కుమార్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అనంతరం సిద్దిపేట శేఖర్ రెడ్డి జక్క సుధాకర్ రెడ్డి, సూరుగు శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ...పదేళ్ల బిజెపి, బిఆర్ఎస్ పాలనలో అవినీతి, నిరుద్యోగంతో ప్రజలు బాధపడ్డారన్నారు.రాబోయే ఎన్నికలు అనేవి మన పిల్లల భవిష్యత్తు పై ఆధారపడి ఉన్నాయని ఓటర్లు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ సుగుగు రాజమ్మ,ఎలక్షన్ ఇంచార్జ్ సిద్దిపేట శేఖర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జక్క సుధాకర్ రెడ్డి, శ్రీ ఆదిమావిష్ణు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి సురుగు శ్రీనివాస్,బొమ్మ మైసయ్య, రసాల జంగయ్య, మల్కాపురం నరసింహ, పందుల నగేష్, వడ్డేపల్లి బుచ్చయ్య, జక్క యది రెడ్డి, దాచేపల్లి మనోహర్ గుప్తా,సురుగు మల్లేష్, సూర్కంటి సత్తి రెడ్డి, పన్నాల రాజు రెడ్డి, అత్తపురం వెంకట్ రెడ్డి, బొమ్మ రాములు, వరకాంతం వెంకట్ రామ్ రెడ్డి, బొమ్మ యాదయ్య, బొమ్మ తిరుమల్లేష్, బొమ్మ మహేష్, బొమ్మ లింగస్వామి, ఉదరి రమేష్, బొమ్మ సాలయ్య, ఆదిమూలం శ్రీనివాస్, బిట్టు రాము, మెరుగు సాయి, సూర్కంటి మోహన్ రెడ్డి, వరకాంతం రంగారెడ్డి, ఎస్. కే హజరాత్, ఎస్కే జాంగిర్, సయ్యద్ జానీ, సయ్యద్ సలీం తదితరులు పాల్గొన్నారు.







# జిల్లా కలెక్టర్ కార్యాచరణతో పది ఫలితాల్లో సూర్యాపేట జిల్లా మెరుగైన స్థానం

**గుణాత్మక విద్య తోనే మెరుగైన ఫలితాలు**

**కోదాడ హుజూర్నగర్లలో 161 మంది విద్యార్థులు 10 జిపిఎస్ సాధించడం అభినందనీయం**

**భవిష్యత్తులో సూర్యాపేట జిల్లాను ఫలితాల్లో అగ్రస్థానంలో నిలపాలి...డిఇఓ అశోక్**

**10 జిపిఏ సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసిన డీఈవో అశోక్**

కోదాడ టౌన్ మే 10 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటరావు పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి నవంబర్ మాసం నుండి ప్రత్యేక తరగతులు నిర్వహించడం మూలంగా పరీక్ష ఫలితాల్లో సూర్యాపేట జిల్లా రాష్ట్రంలో మెరుగైన స్థానంలో నిలిచిందని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు శుక్రవారం కోదాడ పట్టణంలోని కేటీఎస్ పాఠశాలలో సూర్యాపేట జిల్లా విద్యాశాఖ పక్షాన కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల్లోని అన్ని యాజమాన్యాల పాఠశాలల నుండి 10 జిపిఏ సాధించిన 161 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసి మాట్లాడారు. ప్రత్యేక బృందాలు పర్యవేక్షణ చేయడంతో పాటు ఉపాధ్యాయులు సమిష్టి కృషితో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలతో ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం అవుతుందన్నారు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో సూర్యాపేట జిల్లాలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. ప్రతిభా పురస్కారాలతో విద్యార్థుల్లో పోటీ తత్వం తోపాటు మెరుగైన ఫలితాలు సాధించాలని లక్ష్యం ఏర్పడుతుందన్నారు.. అనంతరం కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల నుండి 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసి అభినందించారు . ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిని ఘనంగా సన్మానించారు. కోదాడ మండల విద్యాధికారి యం. డి సలీం షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండల విద్యాధికారి చత్రు నాయక్,ఏసీఈ శ్రీనయ్య సెక

# చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలి

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

భువనగిరి,మే 10 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం లోని 30.31వార్డు లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపిం చాలని ఎండీ మజహర్ ఆధ్వర్యంలో గడప గడప కు వెళ్లి మైనారిటీ లను కలిసి ఓట్లను అభ్యర్థించిన భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు బీజేపీ అధికారం లో కి వస్తే మైనారిటీ ల రిజర్వేషన్ లు తొలగిస్తామని చెబుతుందని సీఏఏ, ఎన్ ఆర్ సి అమలు చేయడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు.రాష్ట్రం లో ముస్లిం మైనారిటీ లకు 4%రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో 6గ్యారంటీ లు అమలు అవుతున్నాయని కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లో కి రాగానే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని కేంద్ర పథకాలు కూడా ప్రజలకు అందాలంటే మత తత్వ పార్టీ బీజేపీ బి ఆర్ ఎస్ ను ఓడించి భారీ మెజారిటీ తో చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించి పార్లమెంట్ కు పంపాలని కోరారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ వెంకట్ నాయక్,ఎండీ కౌసర్ ఎండీ అవేస్ చిస్తీ,ఎండీ జలీల్, ఎండీ వాహెద్,మహిళలు మునీరా,ఫర్హానా,శాకేరా తదితరులు పాల్గొన్నారు.






# దేశంలో పెరుగుతున్న అసమానతల పట్ల... ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్**



మిర్యాలగూడ, మే 10,( ప్రజా జ్యోతి ): భారత దేశంలో ప్రభుత్వాలు ఎన్ని మారిన రోజురోజుకి ప్రజల మధ్య అసమానతలు పెరిగిపోతున్నాయని రాష్ట్ర హై కోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో స్థానిక యుటిఎఫ్ టీచర్స్ భవన్ లో ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రజాస్వామ్యం – పరిరక్షణ" సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ విధివిధానాల వలన దేశంలో ప్రజల మధ్య రోజుకి అసమానతలు పెరుగుతూనే ఉన్నాయని, కొంతమంది కోటీశ్వరులుగా మారి వారి చేతిలో బిలియన్ డాలర్లు ఉన్నాయని, పేదలు ఇలాంటి అభివృద్ధికి నోచుకోక మరింత పేదలుగానే ఉన్నారని అన్నారు. మోడీ పాలనలో సామాన్యులు, పేదలకు ఒరిగిందేమీ లేదని ఆయన అన్నారు. పైగా ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేసే సూచనలు మోడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. మళ్ళీ మోడీ పాలనలోకి వస్తె ఎన్నికలుండవని,నియంత పాలన ఉంటుందని హెచ్చరించారు. దేశంలో జరుగుతున్న పరిస్థితులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో సామాజికవేత్త డాక్టర్ జె.రాజు, చీదల్ల యాదయ్య, మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎ. అజీజ్, బాధ్యులు ఎం.ఎ. జబ్బార్, ఎం.ఎ. ఖాదర్, యూసుఫ్ జిలానీ తదితరులున్నారు.

# వడదెబ్బకు మృతి



రామన్నపేట మే 10 ప్రజా జ్యోతి: పట్టణానికి చెందిన గట్టు రాములు 69 సంవత్సరాలు అనే వ్యక్తి గత మూడు రోజుల నుండి కూలీ పనికి వెళుతుండగా ఎండ వేడి తట్టుకోలేక అస్వస్థకు గురయ్యారు ఈ క్రమంలో శు క్రవారం ఉదయం మృతి చెందాడు

# క్యామ మల్లేష్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలి

**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

నార్కట్ పల్లి మే 10( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండల కేంద్రంలో ఆరు, ఏడు వార్డుల్లో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య గడప గడపకు తిరుగుతూ ఇంటింటా ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన అన్నారు. బ్రాహ్మణ వెల్లంల మాజీ సర్పంచ్ యానాల అశోక్ రెడ్డి, బొబ్బిలి దేవేందర్, బొబ్బిలి మధు, దుబ్బాక శ్రీధర్ యాదవ్, కోటేశ్వర్, రామలింగం, తదితరులు పాల్గొన్నారు.





## అడ్డగూడూర్ శ్రీరామ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షునిగా బోయపల్లి కంట్లం

అడ్డగూడూరు మే 10 ప్రజా జ్యోతి న్యూస్ ః:అడ్డగూడూరు మండల కేంద్రంలో శ్రీరామ ట్రాక్టర్ యూనియన్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శ్రీరామ ట్రాక్టర్ యూనియన్ సంఘం అధ్యక్షుడిగా బోయపల్లి కంట్లం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అనంతరం ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైన బోయపల్లి కంట్లం మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి నా వంతు సహాయ సహకారాలు చేస్తూ కృషి చేస్తానన్నారు, నా ఎన్నికకు సహకరించిన యూనియన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు,గౌరవ అధ్యక్షులుగా బైరెడ్డి నర్సిరెడ్డి, మాదాను అంతోని , ఉపాధ్యక్షులుగా బైరెడ్డి వెంకట్ రెడ్డి, కార్యదర్శులుగా సోమిరెడ్డి పురుషోత్తం రెడ్డి, గూడెపు మహేష్, కోశాధికారిగా బాలెంల రామకృష్ణ నాగులపల్లి బీరప్ప, సహాయ కార్యదర్శులుగా దాసరి బాల కృష్ణ పూజారి సైదులు గా నియమితులయ్యారు, ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ సంఘం ఓనర్లు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

## హజ్ యాత్రికులకు ఘన సన్మానం



మిర్యాలగూడ,మే 10, ( ప్రజా జ్యోతి ): పవిత్ర మక్కా యాత్రకు వెళ్తున్న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని హజ్ యాత్రికులకు శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని అరాఫత్ మస్జిద్ (చిన్న మస్జిద్) లో మిర్యాలగూడ హజ్ సొసైటీ డివిజన్ కార్యదర్శి ఆర్షద్ ఖాన్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ముఫ్తీ ఇమ్రాన్, జానీ భాయ్, కమురుద్దీన్, షరీఫ్ బాయ్, ఏఎస్ఐ షరీఫ్, మొహమ్మద్ అఫ్సర్ పాషా, ఖాజా నజీముద్దీన్,ముఫ్తీ రియాజ్, ఎస్.కె ఖాసీం, మహమ్మద్ మజీద్ అలీ, ఎస్.కె నియమతుల్లా, ఎస్కే బషీర్, ఖాదర్ భాయ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఖాజా హామీదుద్దీన్, హజ్ సొసైటీ సభ్యులు వాజిద్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం.. మెజార్టీయే లక్ష్యం

**: కొలను మధు సూదన్**



చౌటుప్పల్ మే 10 ( ప్రజా జ్యోతి ) భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎన్నికలో లక్ష మెజార్టీ తో విజయం సాధించడం ఖాయమని కొయ్యలగూడెం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం చైర్మన్ కొలను మధు సుధన్ అన్నారు. శుక్రవారం కొయ్యలగూడెం లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అభ్యర్థిత్వం పట్ల ప్రజలలో మంచి స్పందన వస్తోందన్నారు.చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు దాదాపు ఖరార్ అయిందని తేలాల్సింది మెజార్టీ అన్నారు.ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకెళ్లి, చేయి గుర్తుకు ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# గిరిజనుల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**పచ్చిమట్ల శివ రాజ్ గౌడ్ రాష్ట్ర నాయకులు**

భువనగిరి,రూరల్ మే 10 (ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ గిరిజనుల గ్రామాల్లో,తిరిగి ఇంటింటా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ రాష్ట్రంతో పాటు కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే గిరిజన సామాన్య ప్రజలకు సమాన్యాయం జరుగు తుందని,గిరిజన ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లందాస్ ఆదినారాయణ అన్నారు. శుక్రవారం భువనగిరి మండ లంలోని రెడ్డినాయక్ తండా, మీటితండా,పచ్చర్లబోడుతండా గ్రామాల్లో భువనగిరి కాంగ్రెస్ పార్టీ,ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి,రాజగోపాల్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గిరిజన గ్రామంలో తిరిగి ఇంటింటా ప్రచారం



నిర్వహించారు. ఈసందర్భంగా పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనుల అభివృద్ధిపై దృష్టి సారించిందని,అలాగే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధినేత వస్తే గిరిజన ప్రజలకు న్యాయం జరుగుతుందని,రిజర్వేషన్ పెంచి గిరిజన బతుకుల్లో కొత్త వెలుగులు వస్తాయని, గిరిజన ప్రజలంతా,ఇందిరమ్మ వారసులు అని ఇందిరమ్మ రాజ్యం కోసం ఇందిరమ్మ మనుమడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉండి అందరూ ఏకతాటిపై వచ్చి చెయ్యి గుర్తుపై ఓటు వేసి భువనగిరి ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించారు కోరారు.



ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వల్లందాస్ ఆదినారాయణ,మండల ఉపాధ్యక్షులు సైరెడ్డి మోహన్ రెడ్డి, నాయకులు లచ్చి రామ నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బానోతు నరసింహ నాయక్,మండల కార్యదర్శి ధరావత్ పాండు నాయక్, రెడ్డినాయక్,తండా గ్రామశాఖ అధ్యక్షులు రాఘు నాయక్ అత్య నాయక్,దేవసోతు నరేష్,కూనుసోతు కృష్ణ నాయక్,బానోతు శంకర్ నాయక్,గుగులోతు పత్య నాయక్,నరసింహ నాయక్ నాయక్, అంజి, నాయక్, పండు నాయక్,సక్రు నాయక్,దేవి సింగ్,నాయక్,శ్రీను నాయక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# భాజపా కండువా కప్పుకున్న బీఆర్ఎస్ నాయకులు

అనంతగిరి మే10హ౹ప్రజా జ్యోతి): మండలంలోని అమీనాబాద్ మాజీ సర్పంచి చిలకమూడి విశ్వేశ్వరరావుతో 200 కుటుంబాలు భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దేశ అభివృద్ధి కోసం మోదీ చేస్తున్న కృషి ఎనలేనిదని అన్నారు. మోడీ ప్రజల కోసం ప్రవేశపెట్టే పథకాలకు ఆకర్షితులై పార్టీ కండువా కప్పుకున్నట్లు తెలిపారు. తనతో పాటు మాజీ ఎంపీటీసీ చిలకమూడి నవీన్,చిలకమూడి రవికుమార్, గోల్ తండా మాజీ సర్పంచి నాగేశ్వరరావు వీరితో పాటు గ్రామంలో 200 కుటుంబాలు భారతీయ జనతా పార్టీ ఆహ్వానించిందన్నారు.కాంగ్రెస్ బిఆర్ఎస్ వల్ల అభివృద్ధి



ఏమి ఉండదని, ఒక భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి సాధ్యం, దేశం సురక్షితంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి హాజరై బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ అంజి యాదవ్, కొండమడుగుల బుల్లెట్,దాసరి ఉపేందర్, పోయల నాగరాజు, చంద్రకళ,సంపూర్ణ,నాగరాణి, వియ్యాల పద్మ,వెంకటేశ్వర్లు,అంకటి పూర్ణయ్య, రమాదేవి,ఉపేంద్ర,మీసాల వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## భాజపా కండువా కప్పుకున్న బీఆర్ఎస్ నాయకులు

అనంతగిరి మే10హ౹ ప్రజా జ్యోతి): మండలంలోని అమీనాబాద్ మాజీ సర్పంచి చిలకమూడి విశ్వేశ్వరరావుతో 200 కుటుంబాలు భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దేశ అభివృద్ధి కోసం మోదీ చేస్తున్న కృషి ఎనలేనిదని అన్నారు. మోడీ ప్రజల కోసం ప్రవేశపెట్టే పథకాలకు ఆకర్షితులై పార్టీ కండువా కప్పుకున్నట్లు తెలిపారు. తనతో పాటు మాజీ ఎంపీటీసీ చిలకమూడి నవీన్,చిలకమూడి రవికుమార్, గోల్ తండా మాజీ సర్పంచి నాగేశ్వరరావు వీరితో పాటు గ్రామంలో 200 కుటుంబాలు భారతీయ జనతా పార్టీ ఆహ్వానించిందన్నారు.కాంగ్రెస్ బిఆర్ఎస్ వల్ల అభివృద్ధి ఏమి ఉండదని, ఒక భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి సాధ్యం, దేశం సురక్షితంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి హాజరై బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ అంజి యాదవ్, కొండమడుగుల బుల్లెట్,దాసరి ఉపేందర్, పోయల నాగరాజు,చంద్రకళ,సంపూర్ణ,నాగరాణి, వియ్యాల పద్మ,వెంకటేశ్వర్లు,అంకటి పూర్ణయ్య, రమాదేవి,ఉపేంద్ర,మీసాల వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చామల గెలుపు కాంక్షిస్తూ కాంగ్రెస్ గడపగడపకు విస్తృత ప్రచారం

నాంపల్లి, మే,10 (ప్రజాజ్యోతి):భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని చిట్టెంపహాడ్ గ్రామంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కాంక్షిస్తూ స్థానిక తాజా మాజీ సర్పంచ్ చందు యాదవ్, కాంగ్రెస్ నాయకురాలు అరుణ సబ్బీ ల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం గడపగడపకు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. 4లక్షల భారీ మెజారిటీతో గెలుపొందారు అన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు.. భువనగిరి మలుపు అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఓటర్లకు వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉండే పార్టీ అన్నారు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 2 లక్షల 50 వేలు ఆర్థిక సహాయం అందించిన జాలే నరసింహ రెడ్డి, బ్రదర్స్

**బైకు అదుపుతప్పడంతో లివర్,ఊపిరితిత్తులపై ప్రభావం...**
**నిరుపేద కుటుంబానికి చేయూతని అందించిన జాలే బ్రదర్స్...**
**కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు..**



దేవరకొండ మే 10( ప్రజా జ్యోతి ) బైకు అదుపుతప్పి లివర్,ఊపిరితిత్తులపై ప్రభావం పడి ప్రాణాపాయం స్థితిలో ఉన్న సంఘటన నల్లగొండ జిల్లా చందంపేట మండలం చిత్రియాల గ్రామానికి చెందిన చాట్ల కిరణ్ 15 రోజుల క్రితం బైక్ మీద నుండి కింద పడి లివర్ డ్యామేజ్ కావడంతో ఆపరేషన్ చేయడానికి పది లక్షలు అవుతాయని ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రి వైద్యులు చెప్పడంతో ఈ సమాచారం తెలుసుకున్న చందంపేట మండలం చిత్రియాల గ్రామానికి సంబంధించిన రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి మెంబర్ జాలే నరసింహారెడ్డి తిలక్ రెడ్డి లు కామినేని ఆసుపత్రికి వెళ్లి చాట్ల కిరణ్ వైద్యం గురించి తెలుసుకొని వెంటనే రెండు లక్షల 50 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు వాళ్ల తల్లిదండ్రులు చాట్ల సరిత రాంబాబు రోజు కూలి పనులు హైదరాబాదులో చేస్తుంటారు నిరుపేద కుటుంబం కావడంతో వారికి అండగా జాలే బ్రదర్స్ ఉంటామని వారికి హామీ ఇచ్చారు కిరణ్ తల్లిదండ్రులు జాల బ్రదర్స్ 250000 ఇవ్వడంతో వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తన కొడుకు పదవ తరగతి ఫలితాలు వచ్చిన రోజే ఫస్ట్ క్లాస్ మార్కులు వచ్చినాయి సంబరపడుతున్న టైం లోనే అంతలోనే యాక్సిడెంట్ అయ్యిందని తల్లిదండ్రులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి**
**రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

పెన్ పహాడ్ ప్రతినిధి మే 10(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ హయాంలోని పల్లెలు అభివృద్ధి చెందాయని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామం నుండి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ పార్టీ నుండి భారీగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి వెంకన్న అధ్యక్షతన సూర్యాపేటకు తరలివెల్లి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సూర్యాపేట లో రెడ్ హౌస్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి నియోజకవర్గ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి మూడు రంగుల కండవాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలోనే పట్టణాలు పల్లెలు అభివృద్ధి చెందాయని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీ ప్రవేశపెడుతున్న పథకాలకు ఆకర్షితులై ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం






జరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి చేరుతున్నారని అందులో భాగంగా, శుక్రవారం గాజుల మల్కాపురం గ్రామము నుండి భారీగా పార్టీలో చేరిన వారికి ప్రతి ఒక్కరిని, మండలంలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తూముల భుజంగరావు ,తూముల సురేష్ రావుల ను,మాజీ మంత్రి అభినందించినారు.కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారిలో మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి, అధ్యక్షతన ఏడుగురు మాజీ వార్డు నెంబర్లు సొంటి ఆంజనేయులు, బోళ్ల లక్ష్మి, రణబోతు వరలక్ష్మి, బండి విజయ, ఎస్ కే యాకూబ్, ఎస్ కే ఇమాంబి, కోప్షన్ సభ్యులు బండి రవీందర్ రెడ్డి, బండి రంగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు బండి సంజీవరెడ్డి, బండి సుధాకర్ రెడ్డి, గుండా అంజయ్య, వరకాల అంజయ్య, ఎరగాని జానకి రాములు, మోత్కూరు సుందరాచారి, శ్రీనివాసచారి, బండి వీరారెడ్డి, బచ్చలకూరి వెంకయ్య, ఎరగాని బక్కయ్య, వట్టికూటి నాగయ్య, దొంత గాని నరసయ్య, పార్టీలో చేరినారు, వీరితో పాటు 250 మంది. బి ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరినారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి, కొప్పుల వేనారెడ్డి, పిన్నమనేని కోటేశ్వరరావు, సముద్రాల రాంబాబు, నారాయణ ప్రవీణ్ రెడ్డి, గజ్జల సైదిరెడ్డి, భూక్య రాథోడ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమక్షంలో..కాంగ్రెస్ లోకి చేరికలు

చౌటుప్పల్ మే 10 ( ప్రజా జ్యోతి ) కాంగ్రెస్ పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండలం అల్లపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు గాలయ్య వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికిపార్టీ కండువాలు కప్పి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**కరివిరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో కి భారీ చేరికలు**

నడిగూడెం మే 10 ( ప్రజా జ్యోతి ) : మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో శుక్రవారం మాజీ సర్పంచ్ గుర్రం నీలిమ గాంధీ ఆధ్వర్యంలో కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీలను అందరికీ అందేలా కృషి చేస్తానని గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు పని చేస్తానని తెలిపారు. అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరినందుకు కార్యకర్తలను అభినందించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బిజెపి,బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పి, నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పొందూరు రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పంద్రాగస్టు 15 నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో కాంగ్రెస్ గవర్నమెంట్ వలన సాధ్యమైద్దన్నారు. ఈ కార్యక్రమంలో రణబోతు రామిరెడ్డి రమాదేవి, ఎంపీటీసీ రణబోతు పద్మ, కేశగాని పద్మ వీరయ్య, గార్లపాటి పద్మ, బెజవాడ మల్లయ్య, గార్లపాటి నాగిరెడ్డి, చంద్రారెడ్డి,వెంకటరెడ్డి, మేకల శీను, మీరా సాహెబ్, షరీఫ్, పాత కుట్ల సతీష్, పెరమళ్ళ షేక్ హసన్ మియా గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీను, గేశ్వరరావు, ఎల్లయ్య, మాసుల వీరయ్య,దేవేందర్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.






# బీజేపి, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకి భారీ చేరికలు



నాంపల్లి, మే,10(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో బీఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణ రెడ్డి ,జిల్లా నాయకులు రెడ్డి రఘుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య ,వైస్ ఎంపీపీ పానగంటి రజిని వెంకన్న గౌడ్, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, పిఎసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి , సీనియర్ నాయకులు నిమ్మల వెంకటరెడ్డి ,ఈదశేఖర్, ఎదుల్ల రాములు ,అడ్వకేట్ కోరే కిషన్, పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి ,మైనార్టీ సెల్ మండల నాయకులు ఎస్కే చాంద్ పాషా,మండల ఉపాధ్యక్షులు గాదేపాక యాదయ్య ఉన్నారు. పార్టీలో చేరిన వారు మాజీ ఉపసర్పంచ్ లు సంగెపు గణేష్, నాంపల్లి హనుమంతు, వార్డ్ మెంబర్లు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గాదేపాక వేలాద్రి, పంగ కొండయ్య, ముఖ్య కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# ముమ్మరంగా బీఆర్ఎస్ పార్టీ ప్రచారం

**చిలుకూరులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు**

చిలుకూరు మే 10 (ప్రజా జ్యోతి ): నల్గొండ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు శుక్రవారం చిలుకూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగూడూరు మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చి నిర్ణయించిన ఎస్ఐ నాగరాజు

అడ్డగూడూరు మే 10 ప్రజా జ్యోతి న్యూస్ ం: యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో శు క్రవారం రోజు ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చి నిర్మించడం జరిగింది పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త కొరకు ఫ్లాగ్ మార్చి నిర్మించడం జరిగింది ఈ కార్యక్రమంలో రామన్న పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మోత్కూరు మండలం ఎస్సై వివిధ మండలాల పోలీస్ సిబ్బంది కర్ణాటక పోలీస్ సిబ్బంది సుమారు 50 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## ఈనెల 11న ఎన్జీ కాలేజీ నుండి క్లాక్ టవర్ వరకు "క్యాండిల్ వాక్"

**ప్రతి ఒక్కరూ "క్యాండిల్ వాక్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**జిల్లా పరిషత్ సీఈవో, పార్లమెంటు ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి**

నల్లగొండ మే 10(ప్రజాజ్యోతి): ఓటరు చైతన్య కార్యక్రమాలలో భాగంగా నైతిక ఓటు హక్కు పై ఈనెల 11 న రాత్రి 7 గంటల నుండి 8 గంటల మధ్యలో నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కాలేజీ నుండి క్లాక్ టవర్ వరకు "క్యాండిల్ వాక్" ను నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో, పార్లమెంటు ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆదేశాల మేరకు ఈ క్యాండిల్ వాక్ ను నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యంగా ఓటు హక్కుపై ఓటర్లలో చైతన్యం కలిగించడంతోపాటు, నైతిక ఓటు ప్రాధాన్యతను తెలియజేపి ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ లో ఓటర్లందరూ పాల్గొని ఓటు వేసేలా చైతన్యం తెచ్చేందుకు ఈ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ర్యాలీలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కార్నర్ మీటింగ్‌కు హాజరైన బిజెపి నాయకులు మన్నెం రంజిత్ యాదవ్



పెద్దవూర మే 10 ( ప్రజా జ్యోతి )మండలంలోని కొత్తలూరు, సిర్సనగండ్ల, తమడ పెల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో బాగంగా కార్నర్ మీటింగ్ నిర్వహించి రేపు జరగబోయే నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి అత్యదిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరడం జరిగింది అనంతరం ప్రదానమంత్రి నరేంద్ర మోడీ గారి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై 20 కుటుంబాలు బిజెపి పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది,ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు చెన్ను వెంకటనారాయణ రెడ్డి, బిజెపి నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి, మరియు బిజెపి సీనియర్ నాయకులు నులక వెంకటరెడ్డి, కొత్తలూరు బూత్ అధ్యక్షుడు కర్ణ వెంకట్ రెడ్డి, సిర్సనగండ్ల బూత్ అధ్యక్షుడు గోవర్ధన్ మరియు సుధాకర్, తమ్మడపల్లి బూత్ అధ్యక్షుడు సల్వాది గోవింద్, కర్ణ కోటిరెడ్డి, రంజిత్ యువసేన అధ్యక్షుడు కే,రాజశేఖర్ మరియు గ్రామ పెద్దలు మహిళలు యువకులు పాల్గొనడం జరిగింది.

# శనివారం సాయంత్రం 6 గంటలతో జిల్లా వ్యాప్తంగా ముగియనున్న ప్రచార కార్యక్రమాలు

**సైలెన్స్ పీరియడ్ లో 24 గంటలు పకడ్బందీ నిఘా కొనసాగించాలి.**

**బల్క్ ఎస్ ఎం ఎస్ లు, సామాజిక మాధ్యమాల్లో ప్రచార పోస్టులు సైతం నిషేధం.**

**11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 13వ తేదీ సాయంత్రం.6 గంటల వరకు మద్యం అమ్మకాలు నిషేధం.**

**జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే సంయుక్తంగా తెలిపారు.**



11వ తేది సాయంత్రం 6 గంటల నుండి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు సభలు,సమావేశాలు రద్దు,ప్రజలు గుంపులుగా ఉండొద్దు.144 సెక్షన్ అమలు.పటిష్ట పర్యవేక్షణలో భాగంగా ప్రజలు యంత్రాంగపు సలహాలు,సూచనలు పాటించాలి.జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే సంయుక్తంగా తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ముందు 48 గంటలు చాలా కీలకమని,ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు.13వ తేదీన పోలింగ్ జరుగనున్న దృష్ట్యా 11వ తేది శనివారం సాయంత్రం 6 గంటలకు అన్ని ప్రచార కార్యక్రమాలు ముగియనున్నట్లు తెలిపారు.11వ తేది శనివారం సాయంత్రం 6 గంటల నుండి 13వ తేదీ పోలింగ్ ముగిసే వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని,ప్రజలు సమూహాలుగా గుమి కూడదం నిషేదమని తెలిపారు.పోలింగ్ కు 48 గంటల ముందు చాలా కీలకమని మైకులు,డీజేలు,సభలు,సమావేశాలు నిర్వహించుట నిషేధమని ఆయన పేర్కొన్నారు.రాజకీయ పార్టీలు,అభ్యర్ధులు తమ ఎన్నికల ప్రచారాన్ని ఈ నెల 11వ తేది సాయంత్రం 6 గంటలకు ముగించాలని ఆయన తెలిపారు.ప్రచార కార్యక్రమాలు ముగిసినందున తదుపరి ఓటర్లను ప్రభావితం చేసే,ఆకర్షించే కార్యక్రమాలు జరుగకుండా పటిష్ట నిఘా కొనసాగించాలని అన్నారు.11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ముగిసే 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు జిల్లాలో మద్యం విక్రయాలు నిలివి వేయాలని,ఆబ్కారీ అధికారులు పటిష్ట నియంత్రణ చర్యలు చేపట్టాలని,విస్తృతంగా తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రతి వాహనాన్ని నిశిత పరిశీలన చేయాలని అన్నారు.ఎన్నికల సంగం ఆదేశాల మేరకు మన జిల్లాలో 13వ తేదీన పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే జరుగుతుందని,ఇట్టి పోలింగ్ సమయాన్ని ఓటర్ల గమనించి సకాలంలో ఓటు హక్కు వినియోగించు కోవాలని ఆయన సూచించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పర్యవేక్షణ టీమ్స్ 24 గంటలు పాటు నిరంతరాయంగా పటిష్ట నిఘాలో ఉండాలని ఆయన పేర్కొన్నారు.రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చ.తప్పక పాటించాలని,ఉల్లంగన జరిగితే ఎన్నికల సంగ మార్గదర్శకాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని వారు స్పష్టం చేసారు.అలాగే మొబైల్ ఫోన్స్ లో బల్క్

ఎస్ ఎం ఎస్ లు, సామాజిక మాధ్యమాల్లో ప్రచార కార్యక్రమాల పోస్టులు సైతం నిషేదమని ఆయన స్పష్టం చేశారు.సైలెన్స్ పీరియడ్ లో అక్రమాలను అడ్డుకునేందుకు అన్ని టీమ్స్ అత్యంత యాక్టివ్ గా పనిచేయాలని వారు సంయుక్తంగా తెలిపారు.

## ఆవుల చెన్నకేశవులు ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

పెద్దవూర మే 10( ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని రంగప్ప కాలనీ వాస్తవ్యులు అయినటువంటి ఆవుల చెన్నకేశవులు కి బ్రెయిన్ ఆపరేషన్ జరిగిందని తెలుసుకుని పరామర్శించి,వారి కుటుంబానికి అండగా ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వీరితో ఈ



కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,మాజీ యంపిపి,తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, సతీష్, సురేష్,ఇస్రం లింగస్వామి,గజ్జల శివానంద రెడ్డి,వంగాల భాస్కర్ రెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి, రామకృష్ణారెడ్డి, మరియు పెద్దవూర యూత్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ బసవేశ్వర స్వామి 891 వ జయంతి వేడుకలు



రామన్నపేట మే 10 ప్రజా జ్యోతి: రామన్నపేటలోహాహావీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యం లో హా హా మహాత్మ బసవేశ్వరస్వామిహా891వ జయంతి ఉత్సవాలు మఠం శశిధరస్వామి పూజలు వైభవంగా నిర్వహించారు, సంఘం అధ్యక్షుడు మోకాళ్ళ వీరేష్ మాట్లాడుతూహామహాత్మా బసవేశ్వరుడు కర్ణాటకలో ఆనాటి పరిస్థితులను బట్టి సిద్ధాంత శిఖామణి ప్రాతిపదికగా అన్ని కులాల ప్రజలను ఏకం చేసేందుకు లింగధారణ చేయించాడు. ప్రపంచంలోనే మొట్టమొదటి పార్లమెంట్ అనుభవమంటపం ఏర్పాటు చేసి అన్ని కులాల మేధావులతో ధార్మిక చర్చలు చేయించారు. అలాగే వీరశైవ ధర్మాన్ని భూమిపై స్థాపించిన జగద్గురువులను కూడా మహాత్మా బసవేశ్వరుడు అనుసరించారు. ఈ కార్యక్రమంలోసంఘం సభ్యులు మోకాళ్ళ శివకుమార్ ఆళ్ల హరికృష్ణ, బాలకృష్ణ, సురేష్, శివకుమార్, కొండప్ప, శేఖర్ అప్ప, అన్నపూర్ణ,హాగాయత్రి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## చదువుకు పేదరికం అడ్డు కాదు:రావెళ్ల సీతారామయ్య



కోదాడ టౌన్ మే 10 ( ప్రజా జ్యోతి): కోదాడ,మే 10:స్థానిక ఎమ్మెస్ కళాశాల అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (ఆస్క్) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ ను రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య సందర్శించి,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు రాదని,ఆస్క్ కోచింగ్ సెంటర్ ద్వారా ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని మీ బంగారు భవిష్యత్తు కు బాటలు వేసే విధంగా కృషి చేయాలని కోరారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆస్క్ కోచింగ్ సెంటర్ కు ఆర్థికంగా సహకరించిన దున్న వెంకటేశ్వర్లు (డివి) జేఎల్ గురుకుల పాఠశాల మఠంపల్లి ఘనంగా సన్మానించడం జరిగింది.ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షన్ల సంఘం ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు,కోర్స్ కోఆర్డినేటర్ గంధం బుచ్చారావు,కే శ్రీకాంత్ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు

## పేదలకు సహాయపడుతున్న స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయం - మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్

**వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కార్మికులకు సామాను అందజేత**

మిర్యాలగూడ, మే 10, ( ప్రజా జ్యోతి ): పేద ప్రజల అభివృద్ధి కోసం తమ వంతుగా సహాయపడుతున్న స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక వాసవి భవన్ లో వాసవి,వనిత, వనిత కుసుమాంబ క్లబ్ ల ఆధ్వర్యంలో అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ కార్మికులకు గొడుగులు, చీరలు, పాదరక్షలు,లుంగీలు,టవల్స్, వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న భార్గవ్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం, స్వచ్ఛంద సంస్థలు బాధ్యతగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తిరునగరు నాగలక్ష్మి,తెడ్ల జవహర్ బాబు,రాయపూడి భవాని,వీరవెల్లి పద్మావతి,కొప్పురావురి రమాదేవి, తల్లం పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.



# పేదల బిడ్డను ఒకసారి ఓటు వేసి ఆశీర్వదించండి

**భువనగిరి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్**
**మాట తప్పిన కాంగ్రెస్ ను ఓడించండి**
**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పిలుపు**





సంస్థాన్ నారాయణపురం, మే 10, (ప్రజాజ్యోతి) : బడుగు బలహీన వర్గాల బిడ్డను ఒకసారి ఓటు వేసి ఆశీర్వదించాలని భువనగిరి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ప్రజలను కోరారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సాయంత్రం బిఆర్ఎస్ పార్టీ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్యామా మల్లేష్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన పథకాలన్నీటిని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. తప్పుడు హామీలు ఇచ్చి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ గెలిచాక వారు చెప్పిన ఒక్క పథకము అమలు చేయలేదని విమర్శించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం బడుగు బలహీన వర్గాలకు చెందిన నాకు కేసీఆర్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చారని వివరించారు. తాను గత 38 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానని తెలిపారు. తాను పేద వర్గాల నుంచే ఎదుగుతూ ఈ స్థాయికి చేరుకున్నానన్నారు. కోమటిరెడ్డి సోదరులు బడుగు బలహీన వర్గాలను రాజకీయంగా అనిచివేస్తారని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భూ ఆక్రమణలకు ,ఫోర్జరీలకు అలవాటు పడిన తప్పుడు వ్యక్తి అన్నారు. తాను ఇప్పటివరకు ఎటువంటి తప్పులు చేయలేదని ప్రజలంతా ఈ విషయాన్ని గమనించాలి అన్నారు. బిజెపి పార్టీ దేవుళ్ల పేరుతో ,మతాల పేరుతో రాజకీయాలు చేయడం తప్ప అభివృద్ధి చేయలేరన్నారు. అందుకే తనకు ఒకసారి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారిని ప్రలోభాలకు గురిచేసి కాంగ్రెస్లో చేర్చుకుంటున్నారని విమర్శించారు. వారి వల్ల తమ పార్టీకి ఎటువంటి నష్టం లేదని వివరించారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వస్తుందని సాకులు చెప్పి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాడని విమర్శించారు. ఒకే ఇంట్లో ఎన్ని పదవులు వస్తాయని ఇది ప్రజలు గమనించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏ పథకాలు ఇవ్వకుండా మభ్య పెడుతున్నారని ఆరోపించారు. ఈ మండల కేంద్రంలో ఎత్తు పొడుగున్న ఒక బిఆర్ఎస్ వ్యక్తిని ఇటీవల కాంగ్రెస్ లో చేర్చుకున్నారన్నారు. ఆయన ఎటువంటి తప్పుడు వ్యక్తో మీ గ్రామస్తులకు తెలుసన్నారు. అలాంటి ఒకరిద్దరు వెళ్ళిపోతే పార్టీకి ఎటువంటి నష్టం లేదన్నారు. కాంగ్రెస్ ను గెలిపించి ఇప్పటికే ప్రజలు నష్టపోయారని ఈసారి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న క్యామ మల్లేష్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ వెంకట నారాయణ గౌడ్, నాయకులు పాల్వాయి స్రవంతి, గడ్డం మురళీధర్ రెడ్డి, నర్రి నరసింహ, మన్నే ఇంద్రసేనారెడ్డి, వైస్ ఎంపీపీ రాజు నాయక్ , జక్కడి ధన్వంత రెడ్డి, చిలువేరు లారీ బిక్షం, జెక్కిడి యాదిరెడ్డి, జొన్నయికోడె జగన్, కట్టెల బిక్షపతి, ఈసం యాదయ్య, దోనూరు శేఖర్ రెడ్డి, దోడ యాదవ రెడ్డి, మన్నే చిత్రసేనారెడ్డి, నల్పరాజు రమేష్, బోడపట్ల భాస్కర్ రెడ్డి, బొడ్డుపల్లి గాలయ్య, పల్లె రాజు రెడ్డి, సోమనబోయిన చంద్రశేఖర్ యాదవ్, తెలంగాణ బిక్షం, పాండురంగా నాయక్, రాసాల వెంకటేశం, రాచకొండ గిరి, సయ్యద్ హసఎం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉప సర్పంచ్ దేశగాని నాగమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరిక




మునగాల మే 10 (ప్రజా జ్యోతి): మునగాల మండలం తాడ్వాయి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ దేశగాని నాగమ్మ – యాదగిరి, సీనియర్ నాయకుడు గట్టు వెంకటేశ్వర్లు బి ఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య ఆధ్వర్యంలో కోదాడ ఎమ్మెల్యే యన్ పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనెపల్లి వీరబాబు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లేపల్లి శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షులు వట్యావుల సైదులు, వల్లోజ్ శ్రీనివాస్, సుధీర్ రెడ్డి,జిల్లేపల్లి బాలకృష్ణ, సోమపంగు గోపి,కోండమీది గుర్వయ్య,కారింగుల వీరయ్య, వెంకన్న,కందుల లింగయ్య,కొల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## కంచర్ల కృష్ణ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**మునగాల మండలం మాజీ జడ్పిటిసి కోల ఉపేందర్**



మునగాల మే 10 (ప్రజా జ్యోతి): మునగాల మండల తడువాయి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు నల్లగొండ పార్లమెంటు ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకి అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొరుతు తడువాయి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటి తిరిగి కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మునగాల మాజీ జెడ్పిటిసి సభ్యులు కోలా ఉపేందర్ రావు గ్రామ అధ్యక్షుడు జిల్లపల్లి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి కోలా ఆంజనేయులు మాజీ సర్పంచ్ లఖ్య నాయక్ మాజీ అధ్యక్షుడు వెంకటరెడ్డి వార్డు మెంబర్ పేరాల వెంకన్న గోవర్ధన చారి జోగయ్య లోడంగి సోమయ్య కోట మంగయ్య కోట మల్సూర్ యూత్ కార్యకర్తలు లోడంగి నరేష్ దేశగాని యజ్ఞేశ్ తదితరులు పాల్గొన్నారు.ఖ

## అన్నమలై రోడ్ షో విజయవంతం చేయాలి

**నల్లగొండలో శానంపూడి సైదిరెడ్డి విజయం ఖాయం.**
**సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు మానుకోవాలి.**
**యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు బిజెపి ద్వారానే సాధ్యం.**
**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు,బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 10(ప్రజాజ్యోతి):యువతకు విద్య ఉపాధి అవకాశాలు బిజెపి ద్వారానే సాధ్యమవుతాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శనివారం తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు అన్నామలై రోడ్ షో సూర్యాపేటలోని ఎన్టీఆర్ పార్కు నుంచి మొదలుకొని పోస్ట్ ఆఫీస్ దగ్గర బహిరంగ సభ ఉంటుందని సభను విజయవంతం చేయాలని అన్నారు.సోషల్ మీడియాలో కొంతమంది టిఆర్ఎస్,కాంగ్రెస్ కార్యకర్తలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అలాంటి ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని అన్నారు.యువత దేశ భవిష్యత్తు కోసం బిజెపి పార్టీ వైపు చూస్తున్నారని దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వన 400 ఎంపీ సీట్లు సాధిస్తారని తెలిపారు.నల్గొండ జిల్లా పోరాటాల ఖిల్లా గతంలో రావినారాయణరెడ్డి జవహర్లాల్ నెహ్రూ కన్నా అత్యధిక మెజార్టీనీ గెలిపించి సత్తా చాటిన జిల్లా నల్గొండ జిల్లా అని అన్నారు.అనంతరం నల్లగొండ జిల్లా బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ కుటుంబ పాలన పార్టీ అని,బిజెపి అంటేనే దేశం కోసం ప్రజల కోసం అహర్నిశలు శ్రమించి ప్రజల కోసం పనిచేసే పార్టీ అని అన్నారు.భారతదేశంలో బిజెపి పార్టీ గెలిస్తేనే దేశ పురోగతి ఉంటుందని లేకపోతే మళ్లీ 50 సంవత్సరాలు వెనక్కు వెళుతుందని తెలిపారు.ప్రపంచ దేశాలు పెట్టుబడుల కోసం భారతదేశం వైపు చూస్తున్నాయని దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వం సుస్థిరపాలన, సమర్ధవంతమైన పాలన శాంతికి నిలయం గా పేరుగాంచింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర,మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ,కర్నాటి కిషన్, పల్స మల్సూర్, కొప్పుల క్రాంతి,వెన్న శశిధర్ రెడ్డి, పోల గాని ధనుంజయ్ గౌడ్,గోగుల రమేష్,ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## బీఆర్ఎస్ గెలిస్తే రాష్ట్రానికి నీళ్లు.. కాంగ్రెస్ గెలిస్తే కన్నీళ్లే...

**మోసపోతే గోసపడతాం...**
**ఎంపీ అభ్యర్థి కంచర్ల కృషారెడ్డి...**
**అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు అభ్యర్థన...**

చింతపల్లి మే 10 (ప్రజాజ్యోతి) పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచారంలో మునిగి పోయా రు.చింతపల్లి మండల కేంద్రంలోని శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి రోడ్ షో నిర్వహించారు.ఈ ప్రచారానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావడంతో మండల కేంద్రం గులాబీ మయంగా మారింది.ఎంపీ అభ్యర్థి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు, హామీల పేరుతో ప్రజలని మభ్యపెట్టి గెలిచారని,,ఆరు గ్యారెంటీలో ఏఒక్క హామీ కూడా నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అందుకే మళ్ళీ బి ఆర్ ఎస్ పార్టీకే ప్రజలు పట్టం కట్టబెట్టడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు... నాకు ఒక ఛాన్స్ ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్,కిషన్ నాయక్,బిల్యానా యక్,మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,ఉజ్జిని కిషన్ రావు,పూల వెంకటయ్య మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## నకిలీ బంగారంతో బరోడా బ్యాంకును బురిడీ కొట్టించిన కేటుగాడు

**నకిలీ బంగారంతో 55లక్షలలోన్ పొందిన వైనం**

గరిడేపల్లి మే 10(ప్రజా జ్యోతి): నకిలీ బంగారంతో బరోడా బ్యాంక్ ను ఓ వ్యక్తి బురిడీ కొట్టించి సుమారు 55 లక్షలు లోన్ తీసుకుని మోసం చేసిన సంఘటన శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి రాయిని గూడెం గ్రామంలోని బ్యాంకు ఆఫ్ బరోడా లో వెలుగులోకి వచ్చింది. నేరేడుచర్ల మండలం వైకుంఠపురం గ్రామానికి చెందిన కేశవరపు రాజేశ్ గతంలో గోల్డ్ షాప్ లో పనిచేశాడు. 2023 మే నెలలో గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ లో తన పేరు,తన బంధువుల పేరు మీద దాదాపు కేజీ న్నర నకిలీ బంగారం కుదువ పెట్టి దాదాపు 56 లక్షల రూపాయలు లోన్ తీసుకొని సంవత్సరం దాటింది. కాగా ఇటీవల బ్యాంక్ లో ఆడిట్ జరిపిన ఉన్నతాధికారులు రాజేశ్ కుదువపెట్టిన బంగారం నకిలీదని తేల్చారు.ఈ నేపథ్యంలో బ్యాంక్ అధికారులు రాజేశ్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా బ్యాంకు సిబ్బంది బంగారం తనిఖీ చేయకుండా ఎలా లోన్ ఇచ్చారనే ప్రశ్న రేకెత్తుతుండడంతో సిబ్బంది పాత్రపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





## వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారం

మునగాల మే 10 (ప్రజా జ్యోతి): మునగాల మండలం బరకతి గూడెం గ్రామంలో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ గెలుపును ఆకాంక్షిస్తూ వినూత్న రీతిలో చిన్నారికి స్నానం చేయిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బరకత్ గూడం గ్రామ శాఖ అధ్యక్షులు సామెల్ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి గెలుపుకై ఇంటింటా ప్రచారం




తిరుమలగిరి మే 10 (ప్రజా జ్యోతి) : ఈనెల 13న భువనగిరి పార్లమెంట్ లో జరిగే ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కొరకు తొండ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు బంగారాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తన గ్రామ యూత్ అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ బిజెపి నాయకులు ఏనుగుల గణేష్ తొక్కు సమ్మయ్య నాగులుగా నరేష్ ముఖ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన రాజన్నగూడెం మాజీ ఉప సర్పంచ్ బూడిద వెంకటేశ్వర్లు

నిడమానూరు,మే10 (ప్రజాజ్యోతి ):రాజన్నగూడెం ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని మాజీ ఉపసర్పంచ్ బూడిద వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉమ్మడి వల్లభ్ రెడ్డి ఆధ్వర్యంలో పిసిసి డెలికేట్ మెంబర్ ముంగి శివమారయ్య యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో వెనిగండ్ల పిఏసిఎస్ డైరెక్టర్ మజ్జిగపు దయాకర్ రెడ్డి, దేవిరెడ్డి నాగిరెడ్డి,ఉమ్మడి ఆనంద్ రెడ్డి, సుంకరబోయిన వెంకన్న,కత్తి ప్రతాప్ రెడ్డి, కాట్నం వెంకటేశ్వర్లు,కోటి ,తదితరులు ,పాల్గొన్నారు.



# బిజెపి గెలిస్తే దేశం ఆగమే...

**బిజెపిని చిత్తుగా ఓడించాలి**
**మత రాజకీయాలతో ప్రజల మధ్య చిచ్చు**
**ఈసారి గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తుంది**
**ప్రజలు అప్రమత్తంగా ఓటెయ్యాలి**
**భువనగిరిలో సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించండి**
**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపు**



సంస్థాన్ నారాయణపురం, మే 10, (ప్రజాజ్యోతి) : దేశంలో ఈసారి ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రజలకు పిలుపునిచ్చారు. తప్పుదారి బిజెపి గెలిస్తే దేశంలో శాంతి భద్రత లోపిస్తాయని, రాజ్యాంగాన్ని మారుస్తుందని హెచ్చరించారు. సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో శుక్రవారం రాత్రి సిపిఎం ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. అంతకుముందు పుట్టపాక గ్రామంలో కార్యకర్తలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ పొరపాటున బిజెపి అధికారంలోకి వస్తే దేశం ఆగమవుతుందని ప్రజలను హెచ్చరించారు. కులాల పేరుతో మతాల పేరుతో రాజకీయాలు చేస్తూ బిజెపి దేశంలోనే ప్రమాదకర పరిస్థితులను సృష్టిస్తుందని విమర్శించారు. అందుకే దేశంలోని 28 పార్టీలతో కలిసి ఇండియా కూటమిగా ఏర్పాటు చేశామన్నారు. దేశవ్యాప్తంగా కూటమి అభ్యర్థులే గెలుపొందబోతున్నారని తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి కంకణం కట్టుకుందని ఆరోపించారు. ఇప్పటికే తప్పుడు కేసులతో ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురి చేస్తున్నది అన్నారు. గత ఎన్నికల్లో నిరుద్యోగులకు 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టిందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చిన బిజెపి 765 మంది రైతులను కాల్చి చంపిందని ఆరోపించారు. పేదల సంక్షేమాన్ని మరిచి బడా కార్పొరేట్ సంస్థలను కాపాడుతుందన్నారు. ప్రభుత్వ సంస్థలన్నింటినీ కార్పొరేట్లకు దారా దత్తం చేసింది అన్నారు. భువనగిరి పార్లమెంటు సభ్యునిగా పేదల ప్రతినిధి జహంగీర్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్ బాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దోనూరు నర్సిరెడ్డి, నాయకులు గుంటూరు శ్రీనివాసాచారి, దోడ యాదవ రెడ్డి, మర్రి వసంత, దంతగోని పెద్దలు, పిట్ట రామచంద్రం, తుమ్మల నర్సిరెడ్డి, చంద్రశేఖర్, దంతగోని అమరేందర్, లాలయ్య, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## కూటమి అభ్యర్థి రఘువీర్ రెడ్డి విజయం కోరుతూ -నేడు అన్ని మండల కేంద్రాలలో సిపిఎం బైక్ ర్యాలీ

మిర్యాలగూడ, మే 10,( ప్రజా జ్యోతి ): ఇండియా కూటమిలో భాగంగా నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయం కోరుతూ ఈ నెల 11న పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అన్ని మండల కేంద్రాలలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిపిఎం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల, అడవిదేవులపల్లి, వేములపల్లి మాడుగులపల్లి మండలాలు, మిర్యాలగూడ పట్టణంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి బస్టాండు, రాజీవ్ చౌక్ మీదుగా ఈదులగూడెం చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సిపిఎం కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మూడవత్ రవి నాయక్, పరశురాములు, గుంటోజు వీరాచారి, రామారావు, బాషా పాల్గొన్నారు.



## మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు.**

సూర్యాపేట కలెక్టరేట్,మే 10(ప్రజాజ్యోతి):మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో డ్రైడే నిర్వహణలో భాగంగా మొక్కలకు అదనపు కలెక్టర్ సి.హెచ్.ప్రియాంకతో కలసి నీరు పోశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణం సమతుల్యం గా ఉండాలన్న,వర్షాలు పడాలన్న మొక్కల సంరక్షణ చేపట్టాలని సూచించారు.వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతలు ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు.గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో అలాగే నర్సరీలలో మొక్కలకు ఎండ తీవ్రత దృష్ట్యా తరుచుగా నీటిని అందించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఓ సుదర్శన్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.